వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యం

- నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ: వైఎస్సార్‌సీపీ సంక్షేమ పాలనకు ఆకర్షితులై పెద్ద ఎత్తున పార్టీలో చేరుతుండడం శుభపరిణామమని, త్వరలో జరిగే ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్‌కు చెందిన 500 కుటుంబాలు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. మినీబైపాస్ రోడ్డులోని తన కార్యాలయంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ అండగా ఉంటామని, పార్టీలోనూ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. మేయర్ స్రవంతి, నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్రాధ్యక్షుడు మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోటేశ్వర్‌రెడ్డి, వాకాటి వెంకటరామిరెడ్డి, చెవిరెడ్డి గోపాల్‌రెడ్డి, పోచరెడ్డి శ్రీహరి రెడ్డి, 20వ డివిజన్ ఇన్‌చార్జి రావు శ్రీనివాసరావు, తాళ్లూరు సురేష్ బాబు, క్లస్టర్–2 ఉపాధ్యక్షుడు దువ్వూరు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- రూరల్ మండలం సౌత్‌మోపూరుకు చెందిన 40 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. మినీ బైపాస్‌లోని తన కార్యాలయంలో ఆదాల పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ పార్టీలో చేరిన సౌత్‌మోపూరు గ్రామస్తులను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామన్నారు. మేయర్ స్రవంతి, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్రాధ్యక్షుడు మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి , శివసునీల్‌రెడ్డి, సౌత్‌మోపూరు నాయకులు సతీష్‌కుమార్, కిరణ్‌రెడ్డి, మన్నవరం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన సౌత్‌మోపూరువాసులతో ఆదాల



20వ డివిజన్‌వాసికి పార్టీ కండువా కప్పుతున్న ఆదాల

జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు



21వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మొయిళ్ల గౌరి



20వ డివిజన్‌లో...

నెల్లూరు(బారకాసు): జగనన్న ప్రభుత్వంలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు జరిగిందని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, 21వ డివిజన్ కార్పొరేటర్ మొయిళ్ల గౌరి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్‌లో ఆదివారం ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను జగనన్న నెరవేర్చారని తెలిపారు. నవరత్న పథకాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించారని తెలిపారు. 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి జిల్లాలో, రూరల్ ఇన్‌చార్జిగా తొమ్మిది నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆయనకే తమ ఆశీస్సులు అందిస్తామని రూరల్ ప్రజలు చెబుతున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జేసీఎస్ ఇన్‌చార్జి మొయిళ్ల సురేష్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పెంచలనరసారెడ్డి, రాజారెడ్డి, రమణ, వెంకటరత్నం, శేఖర్, సాయి, బుజ్జన్న, మాల్యాద్రి, సుబ్బారావు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ: రూరల్ నియోజకవర్గ పరిధిలోని 27వ డివిజన్ చంద్రమౌళీనగర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు కల్లూరు లక్ష్మీరెడ్డి, అనితారెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. వైఎస్సార్‌సీపీ ఎంపీగావిజయసాయిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వైపీరెడ్డి, నరసింహారెడ్డి, అల్లాబక్షు, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేణుగోపాలుడి బ్రహ్మోత్సవాలు

నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. చివరిరోజు ఉదయం బ్రహ్మోత్సవాలతో అలిసిపోయిన వేణుగోపాలుడికి చక్ర స్నానాన్ని నిర్వహించారు. రాత్రి రుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాలుడ్ని విశేషంగా అలంకరించి ఏకాంతసేవను వేడుకగా నిర్వహించారు. చక్రస్నానానికి విరుపావఝుల గిరికృష్ణ, సంయుక్త దంపతులు, ఏకాంత సేవకు సన్నపురెడ్డి సుకన్య, సన్నపురెడ్డి సుధాకర్‌రెడ్డి, సుమన వ్యవహరించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, ధర్మకర్తల మండలి చైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, ఈఓ గిరికృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



వేణుగోపాలుడికి చక్రస్నానం జరుపుతున్న వేదపండితులు

ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం



నృత్య కళాకారులకు సత్కారం

నెల్లూరు(బృందావనం): పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, గండికోట చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజం హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఔత్సాహిక నృత్యకళాకారులను వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు మెట్టు రామచంద్రప్రసాద్, డాక్టర్ శ్యాంధన్, బీ మురళీకృష్ణ, జీ మురళీకృష్ణ, ఎస్వీ రమేష్‌బాబు, అందె శ్రీనివాసులు, ఎన్ బలరామయ్యనాయుడు తదితరులు సత్కరించారు. బాలలు, విద్యతో పాటు కళల్లోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మురళీమోహన్‌రాజు, టీ వెంకటేశ్వర్లు, వై చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

'మానవ సేవే మాధవ సేవ' సేవలు అభినందనీయం

నెల్లూరు(బృందావనం): మానవ సేవే మాధవ సేవ బృందం చేపడుతున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ఏపీజీఈఎఫ్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్‌రావు కొనియాడారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులతో ఏర్పాటైన 'మానవసేవే మాధవ సేవ' బృందం సభ్యులు, విశ్రాంత ప్రభుత్వ వైద్యులు రావిప్రోలు ఇందిర తన మనువరాలు అక్షయశ్రీ పుట్టిన రోజు వేడుకలను కొండాయపాళెం రోడ్డులోని జనహిత–వాత్సల్య ఆశ్రమంలో ఆదివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. అలాగే పబ్లిక్ హెల్త్‌నర్సు పర్వత ప్రఫుల్లా ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రావు మాట్లాడుతూ గత కొనేళ్లుగా ఆశ్రమానికి తమ బృందం సభ్యులు అందిస్తున్న సేవలను వివరించారు.



అనంతరం అక్షయశ్రీ, ప్రఫుల్లాను ఆశ్రమ నిర్వాహకులు సాంబశివరావు సన్మానించారు. ప్రభుత్వ వైద్యులు జీజియాబాయి, షాలిని, డాక్టర్ మున్వర్ సుల్తానా, అక్షయశ్రీ, ,ప్రఫుల్లా, అరవ పరిమళ, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు జీవీ పుల్లారెడ్డి, రాఘవ విశ్వనాథం, విజయమ్మ, వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నెల్లూరు(వేదాయపాళెం): జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ కాలనీ ఎదురుగా జాతీయ రహదారిపై మజ్జిగ, మంచి నీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఖజానా వెంకటశేషయ్య ఆచారి, 47 డివిజన్ కార్పొరేటర్ పొట్లూరు రామకృష్ణ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటశేషయ్య ఆచారి మాట్లాడుతూ నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి సహకారంతో విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీకి కేటాయించిన 25 సెంట్ల స్థలంలో చలివేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. వేసవి పూర్తయ్యే వరకు చలివేంద్రాన్ని కొనసాగిస్తామన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి సురేష్‌ఆచారి, కోశాధికారి ఏలూరు బాబు, నాయకులు రఘురామయ్య, చంద్ర, రామ్మూర్తి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌కు దంత పరీక్షలు



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్మైల్ డెంటల్ హాస్పిటల్ సౌజన్యంతో వాకర్స్‌కు ఆదివారం దంత పరీక్షలు నిర్వహించారు. దంత వైద్యులు భవాని, యజ్ఞప్రియ వాకర్స్‌కు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డీవీ సుబ్బరాజు, ఎస్ రమేష్‌బాబు, అసోసియేషన్ వ్యవస్థాపకులు నరేంద్రరెడ్డి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మే 26న బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

నెల్లూరు(బృందావనం): నగరంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్ వద్ద ఉన్న డీఎస్సార్ కల్యాణ మండపంలో మే 26న ఆరో రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్ ఆదివారం తెలిపారు. అఖిల భారత బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రాల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి సంయుక్త సహకారంతో వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వివాహ పరిచయ వేదికకు వచ్చే వారు మే 5లోగా అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 98484 86599, 79013 54004 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

లారీ క్యాబిన్ దగ్ధం

నెల్లూరు(క్రైమ్): జాతీయరహదారిపై వెళ్తున్న లారీలో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగడంతో క్యాబిన్ దగ్ధమైంది. వివరాలు..గుంటూరు జిల్లా నుంచి నెల్లూరుకు ఆదివారం సిమెంట్ లోడుతో బయలుదేరిన లారీ జాతీయ రహదారిపై ఉన్న ఏ–1 హోటల్ వద్దకు చేరుకోగానే బ్యాటరీ వద్ద షార్ట్‌సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. ఈ విషయాన్ని గమనించిన లారీ డ్రైవర్ కిందకు దిగి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే లారీ క్యాబిన్ దగ్ధమైంది.

వైభవంగా..
కోదండరాముడి మహాపట్టాభిషేకం



నెల్లూరు(బృందావనం):బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరం ఆధ్వర్యంలో వాకాటి నరసయ్య, త్యాగరాజ కల్యాణ మండపంలో అనంత కోదండరామస్వామి మహాపట్టాభిషేకాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం మందిరంలో ప్రధానార్చకుడు బృందావనం శ్రీనివాస్‌దీక్షితులు ఆధ్వర్యంలో విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, స్వామివారికి పంచగవ్య ప్రాసన, సప్తకలశ ఆరాధన, నదీ జలాభిషేకం, విశేష హోమాలు, లఘు పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం కల్యాణ మండపంలోని కల్యాణ వేదికపై విష్వక్సేనారాధన, శుద్ధి పుణ్యాహవాచనం, అగ్నిప్రణయనం, రాష్ట్రభుక్ హోమం, మహాపూర్ణాహుతి, మహాపట్టాభిషేకం, చతుర్వేద పారాయణం జరిపారు. భక్తులు విశేషంగా హాజరై పట్టాభిరాముడిని కనులారా దర్శించుకుని తన్మయత్వంతో ప్రణమిల్లారు. ఉభయకర్తలుగా ఏవీఎస్ కృష్ణమోహన్, బాలాత్రిపురసుందరి, ఏవీఎస్ సాయిఅఖిలేష్, సాయిలక్ష్మణలేఖన దంపతులు వ్యవహరించారు. సీతారామస్వామి మందిరం, వాకాటి నరసయ్య, త్యాగరాజ కల్యాణ మండపం కమిటీ నిర్వాహకులు అమర్తలూరు వెంకటేశ్వర్లుగుప్తా, సోమిశెట్టి వెంకటరత్నం, తన్నీరు మస్తాన్‌రావు, అమరా మోహన్‌రావు, ఏవీ సత్యం పర్యవేక్షించారు.

నెల్లూరు అభివృద్ధికి వైఎస్సార్‌సీపీని గెలిపించండి



తల్లితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేహారెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరు అభివృద్ధి కోసం త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి కోరారు. ఆదివారం ఆమె తన తండ్రికి మద్దతుగా నగరంలోని 9వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన తల్లి సునందారెడ్డి, పార్టీ డివిజన్ ఇన్‌చార్జి వంగాల శ్రీనివాసులురెడ్డి, తదితరులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరు అభివృద్ధికి తన తండ్రి ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించారన్నారు. పరిశ్రమలు, ఐటీ సెజ్‌ను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాల కల్పన, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, తదితర కార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను రూపొందించారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఖలీల్‌అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు బళ్లారి అనిల్‌కుమార్, సురేష్, కొట్లపూడి వెంకటేశ్వర్లు, తిప్పిరెడ్డి జానకిరామిరెడ్డి, కొండూరు బాలాజీ, తంగుపల్లి కృష్ణయ్య, ఆర్సీ మణి, పార్టీ జిల్లా మహిళావిభాగం అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, నాయకులు కర్తం జ్యోతి, మాధవివర్మ, బెందాళం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు లతారెడ్డి గుడ్‌బై..

- మంత్రి కాకాణి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరిక

నెల్లూరు(వీఆర్సీసెంటర్): కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళాధ్యక్షురాలు అన్నెం లతారెడ్డి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. 300 మంది అనుచరులతో కలిసి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. పొదలకూరు రోడ్డులోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు పార్టీ కండువా కప్పి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడారు. 15 ఏళ్లుగా కాంగ్రెస్‌లో కొనసాగుతున్నా, తగిన గుర్తింపు లేదని, టికెట్లను ఆ పార్టీ అమ్ముకుంటోందని ఆరోపించారు. కాకాణి విజయానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

మానవ హక్కుల పరిరక్షణే ధ్యేయం

నెల్లూరు(బృందావనం): జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణే తమ సంస్థ ధ్యేయమని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ (ఏఐహెచ్‌ఆర్) సంస్థ జిల్లా చీఫ్ చౌహాన్ లక్ష్మణ్‌సింగ్ తెలిపారు. మూలాపేటలోని ఏఐహెచ్‌ఆర్ కార్యాలయంలో నూతన సభ్యులకు ఆదివారం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. మాజీ కౌన్సిలర్ పడవల సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌సింగ్ మాట్లాడుతూ 1987లో అప్పటి భారత రాష్ట్రపతి జ్ఞానీజైల్‌సింగ్ ఏఐహెచ్‌ఆర్ సంస్థను స్థాపించారని తెలిపారు. ఆసియా ఖండంలోనే ప్రధానమైన మానవహక్కుల పరిరక్షణ సంస్థగా ఏఐహెచ్‌ఆర్ పేరు ప్రతిష్టలు గడించిందని వివరించారు. ప్రస్తుతం సంస్థ అధ్యక్షుడిగా ఎంయూ దువా, ప్యాట్రన్ చీఫ్‌గా సుప్రీంకోర్టు జస్టిస్ వీఎస్ సిర్పూర్కర్ కొనసాగుతున్నారని తెలిపారు. గత మూడున్నర దశాబ్దాలుగా మానవ హక్కుల పరిరక్షణకు సంస్థ అందించిన సేవలు ఎనలేనివన్నారు. మానవ హక్కులకు ఎలాంటి ఉల్లంఘన జరిగినా తమ దృష్టికి తీసుకొస్తే న్యాయం కోసం కృషి చేస్తామన్నారు. జిల్లా చీఫ్ ప్యాట్రన్ ఎద్దల రామచంద్రారెడ్డి, సభ్యులు మురళీకృష్ణ, యోగేంద్రనాథ్, శ్రీనివాసులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మణ్‌సింగ్

రెండో విడత ర్యాండమైజేషన్

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలో ఎన్నికల విధులకు సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా ఆదివారం కేటాయించారు. కలెక్టరేట్లోని ఎస్సార్ శంకరన్ వీసీ హాల్లో ర్యాండమైజేషన్‌ను సాధారణ పరిశీలకులు నితిన్‌సింగ్ బదారియా, రామ్‌కుమార్ గౌతమ్ సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్, ఇతర అధికారులు, రిజర్వ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ట్రెయినీ కలెక్టర్ సంజనాసిన్హా, డీఆర్వో లవన్న, సీపీఓ సాల్మన్‌రాజు, ఎన్ఐసీడీఐఓ సురేష్ కుమార్, కలెక్టరేట్ అధికారులు సుబ్రహ్మణ్యం, మధుసూదన్‌శర్మ పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న అధికారులు

కమనీయం.. సీతారాముల కల్యాణం

మనుబోలు : శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా పడమటి వీధి రామాలయంలో సీతారాముల కల్యాణాన్ని శనివారం అర్ధరాత్రి కమనీయంగా నిర్వహించారు. తొలుత సీతారాములకు పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. విశేష పూజల చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. వేదమంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. అనంతరం నవ దంపతులను భక్తులు భుజాలపై మోస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామస్తులు సీతారాములకు కొబ్బరికాయలు, పండ్లు పూలతో మంగళ హారతులు పట్టారు.

క్లుప్తంగా

ప్రచార వాహనాలకు అనుమతులు తప్పనిసరి

- జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్



నెల్లూరు(దర్గామిట్ట): రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వినియోగించే ఎన్నికల ప్రచార వాహనాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఎం హరినారాయణన్ ఆదివారం తెలిపారు. అనుమతి లేని వాహనాలను వినియోగించరాదన్నారు. అనుమతి పొందిన పత్రాన్ని వాహనం ముందు భాగంలో అతికించాలన్నారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీంలు ప్రచార వాహనాలకు అనుమతులు ఉన్నాయా..లేదా అని తనిఖీ చేయాలని సూచించారు. నగదు, మద్యం అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను పట్టుకుని సీజ్ చేయాలని సూచించారు.

ఎన్నికల కోఆర్డినేటర్ల నియామకం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని డివిజన్లకు ఎన్నికల కోఆర్డినేటర్లను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం తెలిపారు. నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, సన్నపురెడ్డి పెంచలరెడ్డి, మనుక్రాంత్‌రెడ్డి, ఆనం జయకుమార్ రెడ్డి, మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి, కిన్నెరప్రసాద్, కొణిదెల సుధీర్‌ను కోఆర్డినేటర్లుగా నియమించినట్లు చెప్పారు.

అదృశ్యమైన బాలికలు సురక్షితం


నెల్లూరు(క్రైమ్): బాలసదన్ నుంచి అదృశ్యమైన ఇద్దరు బాలికలు జొన్నవాడలో సురక్షితంగా ఉన్నారు. వివరాలు..జలదంకి, మరుపూరు గ్రామాలకు చెందిన ఇద్దరు బాలికలు రెవెన్యూ కాలనీలోని బాలసదన్‌లో గత కొంతకాలంగా ఉంటున్నారు. ఈ నెల 25న తెల్లవారుజామున బాలసదన్ నుంచి వారు అదృశ్యమయ్యారు. అక్కడి సిబ్బంది ఫిర్యాదు మేరకు దర్గామిట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. ఐసీపీఎస్, దర్గామిట్ట పోలీసులు సంయుక్తంగా బాలికల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం జొన్నవాడలో బాలికలను గుర్తించి బాలసదన్‌కు అప్పగించారు.

హైవేపై ముమ్మర తనిఖీలు



మనుబోలు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని జాతీయ రహదారి, ఇతర మార్గాల్లో అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ప్రేమలత జాతీయ రహదారిపై పొదలకూరు క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నగదు, వస్తువులను పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రూ.50 వేలకు మించి నగదు, అధిక సంఖ్యలో వస్తువులు ఉంటే వాటికి సంబంధించిన బిల్లులు విధిగా చూపాల్సి ఉంటుందన్నారు. ఆమె వెంట కానిస్టేబుల్ రాజారామ్ ఉన్నారు.

ఓటు హక్కుపై వాకర్స్‌కు అవగాహన



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : పట్టణంలోని డీఎల్ఎన్నార్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వీప్ ఆధ్వర్యంలో ఆదివారం వాకర్స్‌కు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కోవూరు నియోజకవర్గ స్వీప్ నోడల్ ఆఫీసర్ వెంకటరత్నం మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. చదువుకున్న యువకులు మిగిలిన వారికి ఓటుహక్కుపై అవగాహన కల్పించాలని సూచించారు. అవినీతిరహిత ప్రభుత్వం, మంచి పరిపాలన కావాలంటే ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వీప్ సభ్యులు రవిశంకర్‌రెడ్డి, మల్లీశ్వర్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల్లో తనిఖీలు

సోమశిల: అనంతసాగరం మండలం రేవూరు, అనంతసాగరంలోని మద్యం దుకాణాలను జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు నాగమల్లేశ్వరరెడ్డి, ఇన్‌స్పెక్టర్ రేఖ తమ సిబ్బందితో కలిసి ఆదివారం తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాల్లో స్టాక్‌ను పరిశీలించారు.